వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 29 సెప్టెంబర్ 2023


## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శివాలయంలో పూజలు

**చిన్నమండెం, సెప్టెంబర్ 28ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గురువారం మండలంలోని మల్లూరు గ్రామం, మదనపల్లి రోడ్డులో ఉండే శివాలయంలో రాయచోటి నియోజక వర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడపై అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా పిరికిపంద చర్యఅని, ఈ సైకో ప్రభుత్వానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఆయనకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని ప్రార్థించారు. కార్యక్రమలో మల్లూరు, కొత్తపల్లి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎంఎస్ స్వామినాథన్ కన్నుమూత

**జమ్మలమడుగు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ భారతదేశ వ్యవసాయ రంగంలో రైతుల శ్రేయస్సు కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులె తెచ్చి సుధీర్ఘ కాలం రైతులకు అనేక సేవలందించి 98 సంవత్సరాలు ఆయన జీవితం కొనసాగించారని తెలిపారు. స్వామినాథన్ తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణంలో 1925లో జన్మించారని ఆయన వ్యవసాయ కళాశాలలో చేరి అక్కడ వ్యవసాయ శాస్త్రంలో మరో బ్యాచిలర్స్ డిగ్రీని పొందాడని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ప్రజల అవసరాలకు సరిపడినంత ఆహార ధాన్యాలను ఉత్పతినత చేయలేని పరిస్థితుల్లో ఉంది. అకాలంలో నోబెల్ బహుమతి గ్రహీత నార్మన్ బోర్లాగ్ సృష్టించిన మెక్సికన్ పొట్టి గోధుమ నరకాలను మనదేశంలోకి ప్రవేశపెట్టారని వీటి ప్రభావంతో పరిశోధనలు సాగించి అధిక దిగుబడుల నిచ్చి గోధుమ రకాలను రూపొందించాడని ఆయన చేసిన పలు రకాల పరిశోధనలను వివరించారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికి స్థిరకాలంగా, శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్‌ఫండ్

### పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష





కడప సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. గురువారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్‌భాష నివాస క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 10 లక్షల ఏల్ ఓ సిలు, రూ.9 లక్షల 30 వేల చెక్కులను మొత్తం రూ. 19 లక్షల 30 వేలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ.... పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కడప నగరంలో ఈ నాలుగేళ్లలో రూ 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఆరు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద లివర్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సకు దాదాపు ఒక్కరికి 30 లక్షలు పైగా సాయం అందించడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ని గత పాలకుల నిర్లక్ష్యం చేసారని ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆరోగ్యశ్రీకి పెద్దపీట వేస్తూ 1000 రూ దాటిన ప్రతి ఒక్కరికీ, దాదాపుగా 3400 పైగా సేవలను, ఆరోగ్యశ్రీ పథకం కిందకి చేర్చారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు దాదాపు 80 మందికి పైగా ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. తొలుత కడప నగరానికి చెందిన నూనె రమేష్ కి లీవర్ ట్రాన్స్ ప్లాంటేషన్ శాస్త్ర చికిత్స కొరకు వారి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10 లక్షల ఆర్థిక సహాయం క్రింద ఎల్ఓసి ని, నగరానికి చెందిన భాస్కర్ రెడ్డి, రామయ్య, హజీరా బేగం లకు ఆరోగ్య చికిత్స లకు రూ.9 లక్షల, 30 వేల చెక్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందుకు లబ్ధి పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి కలకాలం ఆయనే ముఖ్యమంత్రిగా ఉండా లని, అంజాద్ భాష కూడా భవిష్యత్తులో ఉపముఖ్యమంత్రిగా పదవులను పొంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించాలని కోరుకున్నారు. కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, వైఎస్సార్సీపి నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అపహాస్యం చేస్తున్న వైఎస్ జగన్

- 18 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసిన వైకాపా ప్రభుత్వం
- అరగుండుతో నిరసన చేసిన దళిత యువకులు



**పులివెందుల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**

తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద గురువారం వినూత్నంగా నిరసన తెలిపారు. తెదేపా యువత అరగుండు కొట్టించుకుని నిరసన వ్యక్తం చేశారు. ఎస్టీసెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ ఆధ్వర్యంలో తెదేపాకు చెందిన ఎస్సీ, ఎస్టీ నాయకులు, బీసీ కార్యకర్తలు దాదాపు 30మంది రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సంద్భంగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీలకు వైకాపా ప్రభుత్వం చేసిన మేలు లేకపోగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్లలో ఉన్నటువంటి 18 సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత ద్రోహిగా నిలిచారన్నారు. దివంగత నేత వైఎస్ఆర్, చంద్రబాబునాయుడు వారి హయాంలో ఏ ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయలేదన్నారు. అంబేద్కర్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ అపహాస్యం చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడుపై అక్రమంగా, రాజకీయ కక్షతో అరెస్టు చేశారన్నారు. రాజన్న రాజ్యం తెస్తామని చెప్పి ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్‌మోహన్‌రెడ్డి అన్ని పథకాలను రద్దు చేసి ఎటువంటి సబ్సిడీలు కూడా లేకుండా చేసి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేశారని ఎస్సీ, ఎస్టీ నాయకులు దాసరి దేవేందర్, గణేష్, తదితరులు అరగుండు కొట్టించుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## గుర్రం జాషువా సేవలు చిరస్మరణీయం : డిఆర్ఓ గంగాధర్

**కడప సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



ప్రముఖ రచయిత, కవి, సాహితీకారుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా సేవలు ఎనలేనివని డిఆర్వో గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ప్రముఖ నవయుగ కవి, సాహితీకారుడు గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి డిఆర్వో గంగాధర్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ రచయిత, కవి, సాహితీకారుడు గుర్రం జాషువా జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 1895 వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీ గుంటూరు, ప్రస్తుతం పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాత్రగడ్డపాడులో గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు జన్మించారన్నారు. చిన్నతనం నుంచి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేదని, బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవాడిని, ఆయన 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాశాడన్నారు. రుక్మిణి కళ్యాణం, కోకిల, ధ్రువ విజయం, గబ్బిలం, ఫిరదౌసి, ఖండకావ్యాలు, తదితర అనేక రచనలు చేశాడని, కవితా విశారద, కవికోకిల, నవయుగ చక్రవర్తి, విశ్వకవి సామ్రాట్ గా బిరుదులు పొంది ప్రసిద్ధులైనారన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం కాలంలో యుద్ధ ప్రచార కుడిగా పని చేశారన్నారు. తెలుగు రాష్ట్రంలో జన్మించిన అతి గొప్ప వ్యక్తుల్లో జాషువా ఒకరని, కడు పేద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి గుర్తింపు పొందిన మహనీయుల్లో జాషువా చాలా గొప్పవాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు గుర్రం జాషువా సాహితీ జీవితంపై ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, జిల్లా టూరిజం అధికారి ఎస్. మల్లికార్జున, డీసీవో సుభాషిణి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం మతసామరస్యానికి ప్రతీక

### అన్నదాన కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష



కడప సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మన భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ భాష అన్నారు. గురువారం స్థానిక ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు క్యాంపు కార్యాలయం (పాత మున్సిపల్ ఆఫీసు వద్ద) మహ మ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని "మీలాద్ ఉన్ నబీ" పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ భాష మాట్లాడుతూ.... మన ప్రియతమ ప్రవక్త మహమ్మద్ సల్లేవుల్లాహు వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా కూడా ముస్లిం సోదర సోదరీమణు లున్నారో వారందరూ ఘనంగా ఆయన జన్మ దినోత్సవాన్ని "మీలాద్ ఉన్ నబీ" పేరుతో పండుగను జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉండే ప్రజలందరికీ, కడప నియో జకవర్గ ప్రజలందరికీ ముస్లిం సోదర సోదరీమణు లందరికీ "మీలాద్ ఉన్ నబీ" శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అల్లా పంపిన చివరి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ఆ ప్రవక్త కేవలం ముస్లింలకే కాకుండా యావత్తు మానవాళికి ప్రవక్త గా పంపడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక మనిషి జీవన శైలిని భూమిపై సన్మార్గంలో కోనసాగిం చాలని చెప్పి పూర్తిగా ఆయన తెలియపరచడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాంటి గొప్ప మహోన్నత వ్యక్తి పుట్టినరోజు "మీలాద్ ఉన్ నబీ" పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు అందరూ దానధర్మాలు, అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ, రైతులు సుఖ శాంతుల తో సుభిక్షంగా ప్రతి ఒక్కరు కూడా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించడం జరిగిం దని చెప్పారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవనం సాగించాలని అన్నారు. తొలుత అంజాద్‌భాష చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యానికి సంరక్షించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్ పర్సన్ చాంబర్ లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ వైద్యులు చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తో పాటు ఆయనకు బిపి షుగర్ రక్త శాతం మలేరియా టైఫాయిడ్ లాంటి రోగనిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30 నుండి అక్టోబర్ 30 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వైద్యులు మరియు సిబ్బంది నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక జబ్బులకు సంబంధించిన బిపి షుగర్ రక్త శాతాన్ని నిర్ధారించే నిర్ధారణ పరీక్షలతో పాటు కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే సంబంధిత మలేరియా టైఫాయిడ్ గళ్ళ పరీక్షలు చేసి అక్కడికక్కడే జబ్బులు నిర్ధారించి ప్రభుత్వమే చికిత్స అందిస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవనం కొనసాగించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పమని ఆయన సంకల్పాన్ని ప్రజలంతా గౌరవించేలా ప్రతి ఒక్కరూ రోగనిద్దారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇలాంటి పరీక్షల కోసం ప్రజలే వైద్యుల దగ్గరికి వెళ్లే వారిని కానీ ఈ పథకం ద్వారా వైద్యులు ప్రజల ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స చేస్తారని తెలిపారు చరిత్రలో ఇలాంటి ఒక కార్యక్రమం ఎన్నడు చూడలేదన్నారు. జగన్ అధికారం చేపట్టిన నాటినుండి ప్రజా సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రూపొందించారన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, జెసిఎస్ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, కమల్ భాష, జిలాని, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల పంపిణీ ఎక్కడ?

**దువ్వూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రైతులకు వివిధ రకాల విత్తనాలు సబ్సిడీకి పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారులు మండల సమావేశంలో ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం వర్షాలు కురిసి పదును పోతున్నా విత్తనాల పంపిణీ ఎక్కడని రైతులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల 4 రోజుల పాటు వర్షాలు పడడంతో పొలాలు విత్తనానికి పదునయ్యాయి. ఈ పదునులో రైతులు ఎక్కువగా జొన్న, మొక్కజొన్న, మినుము సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. వ్యవసాయాధికారులు రైతు భరోసా కేంద్రాల్లో మినుములు, జొన్నలు అందుబాటులో ఉంచుతామని కానీ ఇంత వరకు ఆ చర్యలు లేవని తెలుస్తోంది. ప్రస్తుతం మండలంలోని రైతులు విత్తనాల కోసం ప్రొద్దుటూరు, కర్నూలు జిల్లా చాగలమ్రి, ఆళ్లగడ్డకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఈ ఏడాది విత్తనాలు సక్రమంగా లేవని కొందరు విత్తన వ్యాపారులు తెలపడంతో బయటి ప్రాంతాలకు వెళ్లి ఎక్కువ సంఖ్యలో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం 80% సబ్సిడీతో పంపిణీ చేస్తామని చెప్పి ప్రస్తుతం ఆప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందజేయాల్సి ఉంది అయితే ప్రస్తుతానికి రైతులకు ఎటువంటి విత్తనాలు అందలేదని తెలుస్తోంది. కేసీకి నీరు రాకపోవడంతో రైతులు తమ పొలాలు సేద్యం చేసుకొని విత్తనం విత్తేందుకు సిద్ధంగా ఉన్నారు. వారికి కూడా విత్తనాలు అందలేదని చెప్పవచ్చు. కనీసం వ్యవసాయాధికారులు రెండు రోజుల్లో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్టు

- వివాహేతర సంబంధంతోనే హత్య
- వివరాలు తెతలిపిన తాలూకా సీఐ

**కడప క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**



కడప నగరంలోని రవీంద్రనగర్‌లో ఈనెల 25వ తేదీ పఠాన్ సద్దాం ఖాన్ అనే వ్యక్తి హత్యకు గురైన విషయం విదితమే. ఆ కేసులో ముద్దాయి రవీంద్ర నగర్‌కు చెందిన బాబాఫక్రుద్దీన్ అలియాస్‌బబ్లూను అరెస్టు చేసినట్లు కడప తాలూకా సీఐ రాజా తెలిపారు. సద్దాంఖాన్ భార్య ఫక్రూన్‌తో నిందితుడు బాబా ఫక్రుద్దీన్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడన్న కారణంతోనే ఈ హత్య జరిగి నట్లు తమ విచారణలో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. తాలూకా పోలీసు స్టేషన్ లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. సద్దాంఖాన్ రవీంద్రనగర్‌లో అదే వీధికి చెందిన సాదక్‌వలీ కుమార్తె ఫక్రూన్‌ను గత 5 సంవత్సరాల క్రితం ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి ఇరువురు కుమారులున్నారు. గత 10 సంవత్సరాలుగా అదే వీధికి చెందిన బాబాఫక్రుద్దీన్‌తో స్నేహ సంబంధాలున్నాయి. ఈ కారణంగా సద్దాం ఇంటికి నిందితుడు ఫక్రుద్దీన్ వస్తూ పోతూ వారి కుటుం బంతో సన్నిహితంగా ఉండేవాడు. సద్దాంఖాన్ ఇంట్లో లేనప్పుడు కూడా అతని ఇంటికి వచ్చి పోతూ మృతుని భార్యతో సన్నిహితంగా ఉన్నాడన్న అనుమానంతో ఫక్రుద్దీన్‌తో మృతుడు సద్దాంఖాన్ గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో 25వ తేదీ సాయంత్రం నిందితుడు ఫక్రుద్దీన్ అతని స్నేహితుడు రాజేష్‌లు రవీంద్రనగర్‌లోని నూర్ మసీదు సమీపంలోని బుగ్గవంక రక్షణ గోడ వద్ద మద్యం సేవిస్తుండగా మృతుడు సద్దాం అతని స్నేహితుడు షమీవుల్లాలు ఫక్రుద్దీన్ వద్దకు చేరుకొని గొడవ పడడం జరిగిందన్నారు. ఇరువురు స్నేహితులు విడిపించడానికి ప్రయ త్నించినా ఫలితం లేకపోవడంతో పాటు ఫక్రుద్దీన్ సద్దాంను తన వద్ద ఉన్న కత్తితో గొంతుకోశాడు. దీంతో స్నేహితులు ఇరువురు పారిపోయారన్నారు. ఈ కేసులో మృతుని తల్లి షకీలా ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎండీ షరీఫ్ నేతృత్వంలో గురువారం ముద్దాయి ఫక్రుద్దీన్‌ను రామరాజుపల్లె వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇతన్ని కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్సైలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.






## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 28ప్రభాతవార్త:**

పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రంగసముద్రం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను బ్లేస్ బ్రయాన్ ఆశ్రమంలో స్వచ్ఛ సేవలో భాగంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్యం మెరుగుకు ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రంగసముద్రం పంచాయతీలో సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, కార్మికులు, సిబ్బంది స్వచ్ఛతపై ప్రత్యేక దృషి సారించి పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సిఎం. బాషా, చెన్నురాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాల కొండయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


30న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక శిబిరం 2లో

ఉద్యోగులను మోసం చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 4లో

## కన్నుల పండువగా ప్రవక్త జన్మదిన మీలాదున్నబీ ర్యాలీ

– అంబరాన్నంటిన మహమ్మద్ ప్రవక్త జన్మదిన నినాదాలు

జమ్మలమడుగు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం లందరూ చేస్తున్న మిలాదున్నబీ పండగ శాంతియుత ర్యాలీ కన్నుల పండువగా నిర్వహిం చారు. గురువారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు వద్ద పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, అర్బన్ సీఐ సదాశివయ్య, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ, కోఆప్షన్ సభ్యులు దఫేదార్ ఫయాజ్ బాషా, ముస్లిం మైనార్టీ నాయకులు గురువులు ముస్లిం సోదరులతో కలిసి మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా శాంతి కపోతాలు గాలిలోకి ఎగురవేసి శాంతి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జామియా మసీదు పీఠాధిపతి ఆధ్వర్యంలో ర్యాలీ మెయిన్ బజారు, కూరగాయల మార్కెట్, పాత బస్టాండు తదితర ప్రాంతాల నుంచి గూడు మస్తాన్ వలీ దర్గా వద్దకు చేరుకుంది. అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## భగత్‌సింగ్‌కు నివాళి

జమ్మలమడుగు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు యువతకు ఆదర్శమూర్తి షాహిద్ భగత్‌సింగ్ 116వ జయంతి సంద ర్భంగా జమ్మలమడుగులో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్స రాల వయసులోనే దేశం కోసం బ్రిటీష్ వారి చేత ఉరి తీయబడిన యోధుడు భగత్‌సింగ్ అన్నారు. ఆయన గొప్పదనాన్ని ఆయన వివరించారు. యువత ఆయ నను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. యువత కడప ఉక్కు పరిశ్రమ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో నాయకులు రాఘవ, సూరి, ఉదయ్, రాజు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తగదు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు తగదని టీడీపీ కడప ఇన్‌ఛార్జి ఆర్.మాధవి రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం పాత శారదా నిలయం హైస్కూలు పక్కన మాధవిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. వారికి మద్దతుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, పరిశీలకుడు రామ్మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్ కూడా దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప నియోజక వర్గానికి చెందిన పలువురు ముఖ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిలాదున్‌నబీ సందర్భంగా బార్మీ అన్నదానం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



కడప నగరం ట్రంక్‌రోడ్డులోని 2వ గాంధీ బొమ్మ సర్కిల్ వద్ద పవిత్రమైన మీలుదున్ నబబీ మాసో త్సవాలను పురస్కరించుకొని మౌలా నా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వ ర్యంలో ఘనంగా బార్మీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహ ప్రవక్త మొహమ్మద్ (సల్లెల్లాహు, అలైహి వసల్లం) జన్మదినం శుభ సందర్భంగా బార్మీ అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, సొసైటీ సభ్యులు, హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సృష్టికర్త అల్లాహ ఆజ్ఞను పాటించే మహమ్మద్ ప్రవక్త రసూలిల్లాహ..

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



సృష్టికర్త అల్లాహ్ ఆజ్ఞను పాటించే మహమ్మద్ ప్రవక్త రసూలి ల్లాహ జన్మదిన శుభ సందర్భంగా కడప ముస్లిం సోదరులందరూ మూకుమ్మడిగా కలిసి కట్టుగా వేలాది మంది తాలిం మజీద్ నుంచి ర్యాలీ గా చెన్నూరు బస్టాండు కూడళ్ల మీదుగా గుంత బజారు మసీదు వరకు వేలాది మంది ముస్లిం సోదరులు, యువకులు, విద్యార్థులు, విద్యావంతులు, ప్రము ఖులు, మేధావులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా తెదేపా సీనియర్ నాయకులు వి.ఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు. అనంతరం ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అల్లెహి వసల్లం వారి వారి ఆదేశాల మేరకు ఆయన సంకల్పంతో ముస్లిం సోదరులు అందరూ జీవిస్తామని తెలిపారు.

## మంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబుకు సన్మానం

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



రాష్ట్ర క్యాబినెట్‌లో బబేడ బుడగ జంగం కులం వారిని ఎస్సీ జాబితాలో చేర్చి కేంద్రానికి జగన్ సర్కార్ పంపడం సంతోషకరమని బేడా బుడగ జంగం హక్కుల పోరా ట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి అన్నారు. ఇందుకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞత లు తెలిపారు. గురువారం కడపలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ యువ జన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబుకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మాసీమ బాబు ఆధ్వర్యంలో ఆనాడు ప్రజా సంకల్ప యాత్రలో సీఎం జగన్‌రెడ్డిని కలవడం జరిగిందన్నారు. బేడ బుడగ జంగం వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సీఎం నెరవేర్చారని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బంగారు నాగయ్య, జయ చంద్రారెడ్డి, తోట కృష్ణయ్య, యాసిన్ బాషా, బుడగ జంగం నాయకులు, జమ్మయ్య, లక్షుమయ్య, డి.రాముడు, పి.ఆంజనేయులు, సి.చిన్న వెంకటయ్య, సి.లక్ష్మి పాల్గొన్నారు.

## మైత్రి లేఔట్‌లో గణపయ్యను దర్శించుకున్న బీటెక్ రవి

పులివెందుల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మైత్రి లేఔట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి దర్శించు కున్నారు. నిర్వాహకులు బీటెక్ రవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి తనయుడు రాంరెడ్డి, మద్దూరి వెంకట రామిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా గోగుల లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

జాతీయ బిసి సంక్షేమ సంఘం కడప జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా గోగుల లక్ష్మీదేవిని నియమించినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం సెక్రటరీ జనరల్ వెంకట రమణ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆమెకు గురువారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు, ఆంధ్రప్రదేశ్ ఇన్ ఛార్జ్ మహిళ అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ సుభాన్ బీ గోగుల లక్ష్మి దేవికి నియామక పత్రం అందజేశారు.

## న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది

టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో ఎలాంటి ఆదా రాలు లేకుండా చంద్రబాబు పై బనాయించిన కేసును కొట్టివేసి విడుదల చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, న్యాయ వ్యవస్థ పై తమకు పూర్తిగా నమ్మకం ఉందని చంద్రబాబు నిరపరాధిగా బయటికి వస్తా రని టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం స్థానిక శివాలయం కూడలిలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ అనంతరం ప్రొద్దు టూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు 16 రోజులకు చేరుకున్నాయన్నారు. గురువారం మిలాద్ ఉన్ నబీ పండుగ సంద ర్భంగా ముస్లిం సోదరులు దీక్ష శిబిరా నికి వచ్చి చంద్రబాబు త్వరగా బయటికి రావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు ప్రధానం గా బెయిల్ పిటిషన్ దాఖలు చేయలేదని, చేయని స్కిల్ కేసులో నిజ నిరూపణ చేసి బయటకు రావాలన్న ఏంటో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బయటికి వస్తారు అన్న దురుద్దేశంతో ఒకదాని వెనుక ఒకటి పిటి షన్లు దాఖలు చేసి ఎన్నికల వరకు జైలులోనే ఉంచి ఎన్నికలలో లబ్ది పొందాలన్న భ్రమలో వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. కానీ తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని త్వరలోనే చంద్రబాబు విడుదలవుతారని ధీమా వ్యక్తం చేశా రు. ఒకవేళ చంద్రబాబు విడుదల కాకపోయినా తెలుగుదేశం శ్రేణులు ఆత్మ స్థైర్యం కోల్పోతున్నారు గతంలో జగన్ జైలుకెళితే ప్రజలు ఒక్కరు కూడా రోడ్లపై వచ్చి నిరసనలు తెలిపిన ధాకలాలు లేవు అన్నారు. కానీ చంద్రబాబు అరెస్టు అయితే ప్రజలు రాష్ట్రంలో తండోప తండాలుగా రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఐటీని ప్రోత్సహించి ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఐటి ఉద్యోగులు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రానికి తరలివస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం సూచనీయమన్నారు. వైసిపి ప్రభుత్వ పాలన నిరంకుశత్వ పాలనను గుర్తు చేస్తుందన్నారు. ప్రజలు త్వర లోనే వైసీపీ ప్రభుత్వానికి సమాధి కడతారని ఆయన పేర్కొన్నారు.

## రాజధాని పేరుతో అనేక అక్రమాలు

– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

అమరావతి రాజధాని పేరుతో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. వీటన్నింటినీ సీఐడీ గుర్తించిందన్నారు. అసైన్డ్ రైతుల నుంచి భూములను బలవంతంగా లాక్కున్నారని, వారి పేరుతో వచ్చిన ప్లాట్లను కూడా టీడీపీ నేతలు కాజేశారని ఆరోపించారు. ఇందులో హెరిటేజ్, నారాయణ లింగంనేని రమేష్‌కు లబ్ది చేకూర్చారని అందుకు ప్రతిఫలం గా కరకట్టపై బంగళాను చంద్రబాబుకు బహుమతిగా ఇచ్చారన్నారని ఆరోపిం చారు. ప్రజల సొమ్ము దోచుకున్న వారికి శిక్ష పడే వరకు ప్రభుత్వం విశ్రమిం చదన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టుపై ఎవరికీ సానుభూతి లేదన్నారు.

## విప్లవ కెరటం భగత్ సింగ్ : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



బ్రిటీష్ సామ్రాజ్యవాద దాస్య సంకెలాల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణాలర్పించిన అమరవీరుడు షహిద్ భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ నిర్వహించారు. ఆయన స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాలను, ఆయన గొప్ప దనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రఘు, రాముడు, హుసేన్ మియా, నాగేంద్ర, రాజేష్, పవన్, ప్రేమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంబరంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కమలాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త



పట్టణ, గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు వేడుకగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు. యువ నాయకుడు ఇస్మాయిల్ ఆధ్వ ర్యంలో పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీ జెండాలను ఊరేగింపు నిర్వహించారు. రాత్రి స్థానిక దర్గా ఏ గఫారియాలో మక్కా మదీన, బాగ్దాద్ టర్కీ దేశాల నుంచి తెచ్చిన వందకు పైగా పవిత్రమైన వస్తువుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దర్గా పీఠాధిపతి గఫార్ షా ఖాద్రి, ఆయన సోదరులు దస్తగిరి షాఖాద్రి, మౌలానా ఖాద్రీలు బయాన్ చేశారు. పెద్దఎత్తున విచ్చేసిన ముస్లిం సోదరులకు, పెద్దలకు అన్నదానం నిర్వహించారు.

## వైబిఎన్‌పల్లెలో సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం వైబిఎన్ పల్లెలో అమ్ముల సాంబశివరావు ట్రస్టు ఆధ్వర్యంలో స్థాపించిన షిర్డీ సాయిబాబా ఆల యంలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే కాగడ హారతితో జన్మదిన వేడుకలు ప్రారంభ మయ్యాయి. అనంతరం బాబాకు అభిషేకాలను నిర్వహిం చారు. అనంతరం దంపతులు, భక్తులు సాయిబాబా వ్రతంలో పాల్గొన్నారు. సాయి సేవకులు భక్తులచే సాయి వ్రతాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం అనంతరం వైబిఎన్‌పల్లె, బలిజపల్లెల్లో బాబా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవార్లు సాయి నామాన్ని ఆలపించారు. ఈ కార్య క్రమంలో సాయి సేవకులు గౌడ్, రత్నమ్మ, ఆలయ నిర్వాహకులు రెడ్డయ్య నాయుడు, అమ్మినేని జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుతో టిడిపికి పెరుగుతున్న ప్రజా మద్దతు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో రాష్ట్రంలో టిడిపి కి ఉప్పెనల ప్రజా మద్దతు పెరుగు తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు ఏర్పాటుచేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైసిపి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఇంటింటికీ వెళ్లగా ప్రజల గో బ్యాక్ అనే నినాదాలతో వెనుతిరిగి వచ్చారని, ప్రజలలో ఉన్న తమ నాయ కుడిని అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని, ఇది గమనించిన ప్రజలలో టిడిపి పై ప్రజా మద్దతు పార్టీపై నమ్మకం ఉప్పెనలా పెరిగిందని చెప్పడంలో సందేహం లేదన్నారు. అక్రమ కేసులు బనాయించి బాబును జైలు పాలు చేశారని, త్వరలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబును కూడా అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచి స్తున్నట్లు ఆరోపించారు. ఎన్నికలు జరిగితే వైసీపీ ఓటమిపాలు అవుతుందనే భయం వల్లనే ప్రతిపక్ష నేతను అక్రమ అరెస్టు చేశారని, కడిగిన ముత్యము వలె చంద్రబాబు ప్రజలలోకి తిరిగి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ, బాబుకు మానసిక ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీక్ష శిబిరంలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు తెలుగు యువత పట్టణ నాయకులు భరత్ కుమార్ రెడ్డి రాజేష్ నాయుడు బండి విజయభాస్కర్ రెడ్డి పాణ్యం సుబ్బరాయుడు జబి ఉల్లా మస్తాన్ గోలే తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ టీకాలు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



సహదేవ అనిమల్ వెల్ఫేర్ సొసైటి ఆధ్యర్యంలో ప్రపంచ రేబీస్ దినోత్సవం కార్యక్రమాన్ని గురు వారం పట్టణంలోని జీవన జ్యోతి హైస్కూల్లో నిర్వహించారు. సెక్రెటరి డాక్టర్ భాస్కర్ పశువైద్య అద్యాపకులు డాక్టరు పర్యవేక్షణలో పెంపుడు. కుక్కలకు, పిల్లులకు ఉచితంగా యాంటి రాబిస్ టీకాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొద్దుటూరు మునిసి పల్ కమిషనరు వెంకట రమణయ్య, ఆంధ్ర ప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ జింకా విజయలక్ష్మి, జీవన జ్యోతి విద్యా సంస్థల అధినేత గురుదేవ్ రామిరెడ్డి, హారిక హాస్పిటల్ అధినేత, మపు మార్పిడి వైద్యులు, గోపవరం పశు కళాశాల సహ్ ఆచార్యులు డాక్టర్ రాంబాబు పాల్గొ న్నారు. మునిసిపల్ కమిషనర్ పి. వెంకట రమణయ్య మాట్లాడుతూ మూగ జీవుల సేవపట్ల అంకిత భావంతో చేయడం గొప్ప విషయమని భాస్కర్‌ను యువత ఆదర్శం గా తీసుకోవాలన్నారు. జింక విజయ లక్ష్మి మాట్లాడుతూ రేబిస్ వ్యాధి పై అవగాహన కల్పించడం, ఉచితంగా టీకాలు వేయడం, సమస్త జీవరాసుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించే కార్యక్రమాలు చేయడం శు భపరిణామం అన్నారు. గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ భూతదయ కలిగి ఉండి, పెంపుడు జంతువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం సహదేవి అనిమల్ మోవెల్ఫేర్ సొసైటి దార్శనికతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు సమాజ సేవకులు, లక్ష్మణ కుమార్, మధుసుదన్ రెడ్డి,సతీష్ కుమార్, డా? విజయకుమార్, మానవత సంస్థ సభ్యులు కళావతి, భాగ్యలక్ష్మి పశువైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ విద్యార్థులకు పురస్కారాలు

వైవీయూ సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ప్రపంచ టూరిజం దినోత్సవం సంద ర్భంగా బుధవారం విజయ వాడలో జరిగిన కార్యాక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, ఫోటోగ్రఫీ అకా డమీ ఆఫ్ ఇండియా, ఇండి యా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిం చిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఫైనల్ ఇయర్ ఫోటోగ్రఫీ విభాగ విద్యార్థులకు బంగారు పతకాలు మరియు ప్రతిభ పుర స్కారాలు పొందారు. ఈ పతకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ ఇంతియాజ్ అహ్మద్, చేతులమీదుగా అందుకున్నారు. పతకాలు పొందిన కృష్ణారెడ్డి,తేజస్విని యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్‌రెడ్డి ఇరువురిని అభినం దించారు. ఫోటోగ్రాఫర్ కృష్ణారెడ్డి తీసిన చిత్రము కర్నులు జిల్లా దేవరగట్టులో దసర పండుగ రోజు జరిగే బున్ని ఉత్సవ చిత్రానికి గాను అలాగే మరొక ఫోటోగ్రాఫర్ తేజస్విని కడప జిల్లా గండికోటలోని మీర్జా మసీదు చిత్రానికి గాను ఈ పతకాలు పొందారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మీలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం జన్మ దినోత్సవం పురస్కరించుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రొద్దుటూరు ముస్లిం సోదరులు గురువారం భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ మైదుకూరు రోడ్డులోని నజీరుల్లాషా మఠం నుండి ఆసారే షరీఫ్ దర్గా వరకు కొనసాగింది ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ముక్త కంఠంతో ప్రవక్త జన్మదిన పురస్క రించు కొని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మన భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవా లని అన్నారు. మన ప్రియతమ ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్క రించుకొని ప్రపంచవ్యాప్తంగా కూడా ముస్లిం సోదర సోదరీమణులు ఘనంగా ఆయన జన్మ దినోత్సవాన్ని "మీలాద్ ఉన్ నబీ" పేరుతో పండుగను జరుపు కోవడం జరుగుతోందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అల్లా పంపిన చివరి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో వి ఎస్ ముక్తి ఆర్ బొల్లవరం భాష ఫ్రూట్ మర్చంట్ ఖాదర్ వలీ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

వేంపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :



విప్లవవీరుడు షహీద్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలను ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. గురువారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు దాదాపీర్, నాయకులు గౌస్, పీర్‌బాషా, సిరాజ్, తాజ్ కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దాదాపీర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. నేటి తరానికి భగత్‌సింగ్ లాంటి మహా త్ముల జీవితాలు ఆదర్శమని అన్నారు. సమాజ హితం కోసం దేశభక్తిని నింపు కుని ప్రాణాలను అర్పింఇన మహాపురుషుడని కీర్తించారు. భగత్‌సింగ్ ఆశయా లను నెరవేర్చే విధంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మిలాద్-ఉన్‌నబీ ఉత్సవాలు

పెద్దమండ్యం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మహమ్మద్ ప్రవక్త అయిన మహమ్మద్ ముస్తఫా సొల్లలల్లిహూ అలైహి వస్సలమ్ జన్మదినంను పురస్క రించుకుని ముస్లింసోదరులు మిలాదున్ నబీ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.10రోజుల పాటు ప్రవక్త జన్మదినం నుండి దీన్ కోసం వారు పడిన కష్టాలు బాధలు వర్ణణాతీతం. అయినా ఒర్పుతో సహనంతో భరించారు. వారిపై జరిగిన దాడులు గురించి గురువులు పెద్దలు హదీస్ గ్రందాన్ని చదివి వినిపించారు. అనంతరం గందాన్ని ఊరేగింపుగా పురవీదుల గుండా తిరిగి చదివింపులు గావించారు. అనంతరం గ్రామంలోని హిందూ ముస్లీం సోదరులకు ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఫాతెహాలు నిర్వహించి ప్రసాదం పంచిపెట్టారు. కార్యక్రమంలో ముస్లీం సోద రులు, మైనార్టీనాయకులు, పెద్దలు పిల్లలు అందరూ భక్తిశ్రద్దలతో పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు.

## 30న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక శిబిరం

మునిసిపల్ కమిషనర్ రంగస్వామి

మైదుకూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి. శ్రీవా%. జగన్మోహనరెడ్డి ఆశయంలో భాగంగా మైదుకూరు పురపాలక పరిధిలోని శెట్టివారిపల్లి, జోసెఫ్ పేట, వాసవినగర్, మంగలిస్ట్రీట్, విజయనంద్ కాలనీలకు సంబంధించిన ప్రజలకు "జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక శిబిర 30వ తేది ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.00 వరకు బద్వేల్ రోడ్ లోని" గౌరి స్కూల్" నందు నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమీషనర్ వై. రంగస్వామి తెలిపారు. ఎవరి సచివాలయాలకు కేటాయించా బడిన సమ య ములో వారు హాజరు కావలయునని కోరారు. కార్యక్రమంలో అర్బన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోని ఇద్దరు డాక్టర్స్ మరో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్స్ పాల్గొం టారని. ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వబడునని. అవసరమైన వారికి వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద ఆసుపత్రులకు కూడా రెఫర్ చేయబడునన్నారు. కావున ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమీషనర్ రంగస్వామి చంద్రహాస్ రెడ్డి యూ పి హెచ్ సి డాక్టర్ కిరణ్ కోరారు.

## సాహితీ లోకానికి నవయుగ చక్రవర్తి జాషువా

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

తెలుగు సాహితీ లోకానికి గుర్రం జాషువా నవయుగ చక్రవర్తి లాంటి వాడని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. స్థానిక శ్రీరాములుపేటలోని ఉపా ధ్యాయ సేవా కేంద్రంలో గురువారం గుర్రం జాషువా 128వ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణసభలో ఒంటేరు శ్రీని వాసుల రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు కులవివక్షకు వ్యతిరేకంగా గుర్రం జాషువా చేసిన రచనలు మేల్కొలుపుగా ఉన్నా యన్నారు. బాల్యం నుంచే పేదరికం, కుల వివక్ష వంటి సమస్య లు వెంటాడు తున్నా మొక్కవోని దీక్షతో వాటిని ఎదురొడ్డి ఒక గొప్ప కవిగా తనను తాను మలుచు కున్న మహనీయుడని చెప్పారు. ఆయనచే జాలు వారినా ప్రతి రచనలో సమాజం ఒక ప్రతి బింబంలా కనిపిస్తుందని, ఎన్నో సామాజిక వివక్ష లను ఆయన తన కలం ద్వారా ప్రశ్నించారన్నారు. ఒక కవి తన కవిత్వాన్ని కేవలం భాషా సౌందర్యం కోసం మాత్రమే కాకుండా గుర్రం జాషువాలా సమాజోద్ధా రణకు కూడా రాస్తే ఆ కవిత్వానికి సార్థకత లభిస్తుందన్నారు. రచయిత సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జింకాసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాషువా రచ నలు సామాజిక చైతన్యానికి దోహద పడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎల్టిఏ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య ఎస్ఎల్టిఏ నాయకులు భోగా గంగాధర్, మధు, బాబా, పిటిఎలు నాయకులు వల్లెపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా ఆదం గౌస్‌లాజమ్

మైదుకూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



సర్పంచ్‌ల సంఘం మైదుకూరు మండల అధ్యక్షుడుగా వనిపెంట సర్పం చ్ సీనియర్ వైసీపీ నాయకులు ఆదం గౌస్ లాజమ్ ఎన్నిక అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుగా సర్పంచిల సమస్యల పరిష్కా రానికి మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సహకారంతో మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలి పారు. తనకు ఈ పదవి కేటాయింపులో సహకరించిన ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డికి, తోటి సర్పంచులకు, పార్టీ నాయకుల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదని జగనన్న సురక్ష

మైదుకూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్యేశ్యంతో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, అనంతరం ఆయన మైదుకూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరిగిందన్నారు, గత ప్రభుత్వం హయాంలో పథకాలు హమలు పరచక పోగా అవినీతి జరిగిందని అన్నారు,, అందుకు నిదర్శనమె ఈ రోజు చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారన్నారు, తప్పు చేస్తే ఎవరైనా జైలు కెళ్ళాల్సిందే అన్నారు,ప్రజలకు మేలు చేశాము కాబట్టే ధైర్యంగా ప్రజలల్లో తిరగ గలుగుతున్నామన్నారు, ఈనెల 30వ తారీకు నుండి ప్రతి సచివా లయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఇంటికి ఏ యన్ ఎం, వాలంటీర్ సచివాలయకన్వీనర్‌లు తిరిగి ఎవరి ఇంట్లోనైయిన జబ్బు చేసిన వారు ఉంటే గుర్తించి అక్కడే నయము చేయడం లేదా పిహెచ్‌సెంటర్‌కు తరలించడం జరుగుతుందన్నారు. పెద్ద జబ్బు ఐతే ఆరోగ్య శ్రీ పథకం క్రింద రెఫర్ చేసి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు, టీడీపీ వెంటిలేటర్ మీద ఉందని దానికి ఆక్సిజన్ జనసేన పార్టీ అని, జనసేన పొత్తు తప్పుకుంటే టీడీపీ ఎప్పుడో శ్వాస వదులుతుందన్నారు, మునిగి పోయే పడవ టీడీపీ అని అలాంటి టీడీపీ ని ఎవరు ఆద రించరన్నారు,ఈ సమావేశంలో వైస్సార్సీపీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, జడ్పీటీసీ అట్లూరు సుబ్బారెడ్డి, మండలాధ్యక్షులు థామస్, నాగేంద్ర ప్రసాద్, ఉప మండలాధ్యక్షులు ఊటు కూరు రఘురామి రెడ్డి, పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరిన టిడిపి నిరాహార దీక్షలు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా సియం సురేష్ నాయుడు నేతృత్వంలో జరుగుతున్న నిరాహార దీక్ష 14వ రోజుకు చేరింది. నిరాహారదీక్షలకు రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నల్లపూసల నాగరాజు, జిల్లా పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరి విజయ భాస్కర్ రెడ్డి, నరసింహ, శంకర్, శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, ఇస్మాయిల్, బ్రహ్మయ్య, నాగేశ్వర కుమార్, రాధా నాయుడు, శ్రీనివాస్, సుబ్బారాయుడు, సిద్దయ్య, నరేష్, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేస్తారా.. లేక గద్దె దిగుతారా

– అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ డిమాండ్




కలికిరి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:

సీపీఎస్ రద్దు చేస్తారా లేక గద్దె దిగుతారా అని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన జీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పచ్చర్ల సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీపీఎస్ జీవోకి సంబంధించిన ప్రతులను కాల్చి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రతిపక్ష నేత నేటి సీఎం జగన్మోహన్‌రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్దరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి నాలుగున్నర సంవత్సరం అయినప్పటికీ సీపీఎస్ విధానం రద్దు చేయకపోగా జీపీఎస్ విధానాన్ని అమలులోకి తేవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టో బైబిల్, భగవద్గీత, కురాన్‌తో సమానం అని ఈ రోజు సీపీఎస్ ఉద్యోగస్థుల పాలిట నట్టేట ముంచిన జగన్‌మోహన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ పాత పెన్షన్ విధానం అని అమలు చేయాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రెడ్డి రమేష్, సీపీఎస్ నాయకులు కిశోర్, శివ, రిజ్వాన్, నజీర్,అల్తాఫ్, ఇంద్ర, రఫీ, ఈశ్వరయ్య, సుబ్రమణ్యం, దర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం రాష్ట్ర ప్రభుత్వం

ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



ఉద్యోగ, ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును ఆమోదించి వారి ఆశలను రాష్ట్ర ప్రభుత్వం చిదిమేసిందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని కొత్త విధానం దేశానికి అదర్శం అని ప్రభుత్వం చెప్పుకోస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏఐటియుసి సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలిపారు.

# అక్రమ అరెస్టుపై కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనలు




మదనపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మేము సైతంలో భాగంగా చేపడుతున్న రిలేనిరాహారదీక్షలు గురువారం 15వ రోజు కొనసాగింది. చంద్రబాబునాయుడుకు బెయిల్ వచ్చేవరకు రిలేదీక్షలతో పాటు నిరసనలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. ఈ నిరసనల్లో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడును విడుదల చేసేంతవరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామన్నారు. బావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపేందుకు కష్టపడిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడే అన్నారు. అలాంటి వ్యక్తిని ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నాయకులు ఆర్‌జె.వెంకటేష్, యువ నాయకులు యశశ్విరాజ్, చాణిక్యతేజ్, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ, మేకల రెడ్డిశేఖర్, ఎస్.ఎం.రఫి, గుత్తికొండ త్యాగరాజు, మోడెం సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# బికేఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తోపు క్రిష్ణప్ప ఎన్నిక




మదనపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

ఏపి వ్యవసాయ కార్మిక సంఘం(బికేఎంయు) రాష్ట్ర 22వ మహాసభలు బాపట్లలో నిర్వహించారు. ఈ సభలో అన్నమయ్య జిల్లా నుంచి తోపు క్రిష్ణప్పను బికెఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ బంజరభూములు అసైన్‌మెంటు భూములు పేదలకు పంపిణీ చేయడంతో పాటు కోనే రంగారావు భూకమిటీ సిఫారసులు అమలు చేయాలని తెలిపారు. నవరత్నాల్లో భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ సభలో ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల పలితంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వర్గాలకు పేదలకు అప్పట్లో భూ పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. దళితులపై దాడులను అడ్డుకోవాలన్నారు. ఈ సభలో ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వాలీబాల్ పోటీలకు మండల విద్యార్థుల ఎంపిక

రామసముద్రం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



మండలంలోని దిన్నెపల్లె ఆదర్శపాఠశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్‌లో పోటీల్లో వాసు, తేజశ్రీలు జిల్లాస్థాయిలో ఆడి ప్రతిభచూపి రాష్ట్రస్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో విద్యార్థులను ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, పీడి ఇందిరాదేవి, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# అడ్వకేట్ గఫార్ ఇంట్లో విరబూసిన బ్రహ్మ కమలాలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం కృష్ణా నగర్‌లో నివాసముంటున్న స్థానిక కోర్టు అడ్వకేట్ గఫార్ సాబ్ ఇంట్లో బ్రహ్మ కమలాలు విరగబూసిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. గఫార్ ఇంట్లో విరగ బూసిన బ్రహ్మకమలాలు చూడడానికి తంబళ్లపల్లె పుర ప్రజలు ఎగబడ్డారు. తమ ఇంట్లో పూసిన బ్రహ్మ కమలాలను చూసిన గఫార్ కుటుంబ సభ్యులు సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పల్లవి ఎంపిక

తంబళ్లపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన నారాయణరెడ్డి, వాణి దంపతుల కుమార్తె పల్లవి గోపిదిన్నె హైస్కూల్లో చదువుతోంది. పల్లవి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ వాలీబాల్ మండల స్థాయిలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచిన పల్లవి గురువారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విషయమై గురువారం హైస్కూల్లో పల్లవిని హెచ్ఎం చంద్రశేఖర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లవి రాష్ట్ర స్థాయిలో ఘన విజయం సాధించి తల్లిదండ్రులు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో గోపిదిన్నె హైస్కూలు అధ్యాపకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో వీరమహిళలతో సమావేశం



మదనపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణానికిచెందిన కమ్మవీదిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల ఆధ్వర్యంలో వీరమహిళలతో విస్తృతస్థాయి సమావేశంజరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అదోగతి పాలవుతున్నారని, అభివృద్దిలో శూన్యం కనపడుతోందని, సంక్షేమ పథకాలు కార్యక్రమాలు జరగడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వం పాలన చూస్తుంటే అర్థంకాకుండా పోతోందన్నారు. రాష్ట్రం సైకో జగన్‌మోహన్‌రెడ్డి కక్షగట్టి ప్రతిపక్షాలను అనగదొక్కాలన్న ఉద్దేశంతో టిడిపి కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ ప్రజల కోసం పనిచేయాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. పార్టీలన్నీ ఏకమై సైకో రాజ్యాన్ని తరిమికొట్టాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాసాగర్, గంగారపు నవీన్‌కుమార్, గౌతంరెడ్డి, జంగాల శివరామ్, అడపా సురేంద్ర, జగదీష్, గ్రానైట్‌బాబు, దేవేంద్ర, సర్పంచ్ ప్రభాకర్, జనార్ధన్, అర్జున నారాయణ స్వామి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో 5న కాంగ్రెస్ పార్టీచే ర్యాలీ




మదనపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణంలో రాజంపేట పార్లమెంటు స్థాయి కాంగ్రెస్ నాయకులతో అక్టోబర్ 5న ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో రాజంపేట పరనిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అక్టోబర్ 5న భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీ కొన్న కారు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మదనపల్లె రూరల్ మండలంలోని ఐదవ మైలు వద్ద కారు చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. పట్టణంలోని మోతీనగర్‌లో నివాసం ఉన్న కె.మహమ్మద్ రజాక్(45) చెల్లెలు షానహీరాభాను(40) బావమరదులు మహ్మద్ సైఫ్(16) సాహెబ్(10), మరదలు హసీనా కుబ్రా(13) కారులో తిరుపతికి వైద్యచికిత్సల కోసం వెళ్ళి తిరుగు ప్రయాణంలో కారు అదుపుతప్పి సిటిఎం రోడ్డులోని 5వ మైలు వద్ద చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురు గాయపడ్డారు. వీరిని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్తితి విషమంగా ఉండడంతో తిరుపతి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా వినాయక విగ్రహ నిమజ్జనం

కేవి.పల్లె, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ బాట హరిజనవాడలో ఈనెల 18వ తేదీన వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన వినాయకవిగ్రహాన్ని గ్రామస్తులు పదిరోజుల పాటు విశేష పూజలు నిర్వహించారు. రాత్రిపూట వివిద సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. సాయంత్రం వినాయక విగ్రహాన్ని చక్కగా అలంకరించిన చాందినీ బండిలో ఉంచి గ్రామంలో ఊరేగించి గ్రామ సమీపంలోని చెరువలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో వైకాపా మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, వైకాపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమేష్ ప్రజలు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన తనూజారెడ్డి

పీలేరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః



కలికిరి ప్రపంచ శాతంతికోసం శాంతి,స్నేహశీలత, సోదరభావం, సందేశాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి తెలిపారు. ఇతరుల పట్ల సహనం, కరుణ ఐక్యతను పెంపొం దించుకోవాలని మహమ్మద్ ప్రవక్త మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ముస్లీం సోదరులు వారి కుటుంబ సభ్యులకు ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీనివాసులకు డాక్టరేట్

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



తెలుగుబాష అనువాద, అధ్యయన శాఖలో ద్రవిడ విశ్వ విద్యాలయంలో పరిశోధనలు చేసినందకు శ్రీనివాసులకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వర్సిటి పరీక్షల నియంత్రణాధికారి నాగేశ్వర్‌రావు గురువారం తెలిపారు. డాక్టర్ భూక్య తిరుపతి పర్యవేక్షణలో(వేటూరి ప్రబాకర్ శాస్త్రి పీఠికలు, విమర్శనాత్మక పరిశీలన) అన్న అంశంపై సమర్పించిన పరిశోదనా సిద్దాంత గ్రంధానికి శ్రీనివాసులునాయక్ బికిపిహెచ్‌డి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈసందర్బంగా వర్శిటీ భోదన, భోదనేతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మదనపల్లె రూరల్ మండలం వేంపల్లి పంచాయితీ, తుమ్మలతాండా గ్రామానికిచెందిన బి.వెంకటరమణనాయక్ కుమారుడు శ్రీనివాసులు నాయక్‌కు డాక్టరేట్ రావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

వెళ్ళిరావయ్య ఓ బొజ్జగణపయ్య

రామసముద్రం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



రామసముద్రంలోన ఆంజినేయ స్వామి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక చవితికి వినాయకుడుని గురువారం కోలాహాలంగా వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు నిమజ్జనం జరిగింది. స్థానిక కాలనీ వాసులు ఎంతో భక్తిశ్రద్దలతో బొజ్జగణపయ్య విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ట్రాక్టర్‌పై వీధుల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్ళారు. బొజ్జగణపయ్య ముందు శ్రీవారినగర్ వాసులు బళ్ళారిడ్రమ్స్, కొలాటాలు, డాన్సులతో రంగులు చల్లుకొంటూ ఊరేగింపుగా వెళ్ళారు. అంబేద్కర్ సర్కిల్ నందు బాణసంచాపేల్చారు. తమిళనాడు నుంచి గారడి బొమ్మలు, కీలుబొమ్మలాటలు అనంతరం వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. ఎస్ఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో చెరువులో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం జరిగింది.

# ప్రమాదాలు జరగకుండా చర్యలు



రామసముద్రం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని వనగానిపల్లె నుంచి రామసముద్రం వరకు రోడ్డుపక్కన ఉన్న ముళ్ళకంపలను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా, వాహనాలు రాకపోకలు కనపడకుండా ఏపుగా పెరిగిన కంపచెట్లను ఎస్ఐ చంద్రశేఖర్ గురువారం జేసిబితో చెట్టును తొలగించి రోడ్డును విశాలంగా చేశారు. అంతేకాకుండా ముళ్ళపొదల చాటున అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చాయని దీనికి స్పందిస్తూ చెట్టును తొలగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ద్విచక్రవాహనదారులు, ఆటో వాళాలు పరిమితికి మించి ప్రయాణీకులను తోలితే చర్యపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. వీలైనంత త్వరలో ప్రమాదాల నివారణకు బారీగ్రేడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలు భక్తి శ్రద్దలతో మిలాదున్‌నబి



రామసముద్రం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని ముస్లిం సోదరులు గురువారం మిలాదున్‌నబీ పండుగను భక్తిశ్రద్దలతో జరుపుకొన్నారు. మండలంలో దిన్నెపల్లెలోన హజ్రత్ మన్‌ఫీర్‌సయ్యద్ మస్తాన్‌షా ఖాధీ దర్గాలో మహ్మద్ ప్రవపక్త పవిత్ర జ్ఞాపికలకు గందోత్సవం నిర్వహించి పూజలు చేశారు. మైసూర్ నుంచి వచ్చిన పీఠాధిపతి హజ్రత్ మాన్‌పీ సయ్యద్ బృహన్‌షాఖాదరీ మహమ్మద్ ప్రవక్త గురించి ప్రార్థనలుచేశారు.కార్యక్రమంలో సయ్యద్‌గౌస్‌షా, ఖాదర్, పీఠాధిపతి కుటుంబీకులు పాల్గొన్నారు.

# వైభవంగా ఈద్ మిలాద్ జులూస్

భక్తిశ్రద్దలతో ఆసార్ ప్రదర్శన



వాల్మీకిపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః

మహమ్మద్ మహా ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం వాల్మీకిపురంలో ముస్లీంలు ఈద్ మిలాద్ జులూస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మీలా ఉన్ నబీ జెండాలు, బ్యానర్లు చేత పట్టుకుని బ్యాడ్జీలు, కండువాలు ధరించి నినాదాలు చేస్తూ పట్టణంలో నిర్వహించిన ప్రదర్శనతో ధార్మిక శోభ కనిపించింది. అలాగే స్థానిక నాయక వీధి పీర్ల చావిడిలో ఆసారే షరీఫ్ ప్రదర్శనను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్థానిక నాయక్‌వీధి, కోనేటి వీధి, హసన్‌ఖాన్ వీధి, మక్కా మసీదు వీదులలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మహమ్మద్ మహా ప్రవక్త పవిత్ర జీవిత చరిత్రను కొనియాడుతూ భక్తి గీతాలను ఆలపించి ప్రత్యేక ప్రార్దనలు చేశారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, ముతవల్లీలు, మసీదులు ఇమామ్‌లు, జమాత్ పెద్దలు, మిలాద్ ఉన్న నబీ ఉత్సవ కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో ఘనంగా మీలాదున్నబి ఉత్సవాలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో గురువారం ముస్లిం సోదరులు మిలాదున్నబి పండగను ముస్లింలు ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీగా పిలుచుకుంటారు. పండగ సందర్భంగా ముస్లిం సోదరులు సూచిక మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు రకాల వంటకాలను సమర్పించి అల్లా ఆశీర్వాదాలు పొందారు. మండలంలోని గోపిదిన్నె, గంగిరెడ్డిపల్లె, రేణిమాకులపల్లి, కుక్కరాజుపల్లి, కోసువారిపల్లి కొట్టాల, ఎద్దులవారిపల్లి పరిసరాల్లోని ముస్లింలు సైతం మిలాడినబీ పండగ ఘనంగా జరుపుకొని మహమ్మద్ ప్రవక్తకు గురువారం రాత్రి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలు మహమ్మద్ ప్రవక్త పేరుపై అన్నదానం, దానదర్మాలు చేపట్టారు.

# విప్లవ వీరుడు భగత్ సింగ్

వాల్మీకిపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః



14ఏళ్ల వయస్సుకే స్వాతంత్ర్య పోరాటం మొదలు పెట్టిన గొప్ప విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని అన్నమయ్య జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభు చరణ్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆవరనంలో ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునన్నారు. మనమంతా భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫర్హత్‌కౌసర్, ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, ధనలక్ష్మీ, దిలీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాపై దుష్ప్రచారం బాధాకరం

పీలేరు సీనియర్ వైసీపీ నాయకులు షామియానా షఫీ

పీలేరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః



తనపై దుష్ప్రచారం బాధాకరమని పీలేరు సీనియర్ వైకాపా నాయకులు షేక్ షఫీ అలియాస్ షామియాన షఫీ అన్నారు. స్థానిక పట్టణంలోని ప్రకాశం రోడ్డులోని తన షామియానా దుకాణం నందు విలేకరుల సమావేశం గురువారం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పెద్దిరెడ్డి కుటుంబానికి విదేయుడునని అన్నారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వారికి ఎదురొడ్డి సర్పంచిగా పోటీచేశాను వారు అధికార బలంతో వారి అభ్యర్థిని గెలిపించుకున్నారు. 2014లో 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరఫున విధేయతను గుర్తించిన పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్న, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్‌రెడ్డి ఈసారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన భార్య వైస్ సర్పంచిగా నియమిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అది వారి ఇష్టం కానీ, కొంతమంది తాను డబ్బుకు లొంగిపోయి తన భార్యకు సర్పంచి పదవిని వదులుకున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు. సమాజంలో తనను అగౌరవ పరుస్తున్నారు. ఇది తనను మనోవేదనకు గురి చేసిందని ఆవేదన చెందారు. ఈరోజు ప్రవక్త పుట్టినరోజు, మరణించిన రోజు అయిన ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ పవిత్రమైన రోజు ప్రమాణం చేస్తున్నాను, తాను ఎవరి నుంచి డబ్బు తీసుకోలేదు. తన స్వార్థం కోసం ఎవరిని ప్రలోభ పెట్టలేదు. అలా ఎవరైనా నిరూపించిన ఎడల తాను ఎటువంటి శిక్షకైనా సిద్దమని రాజకీయాల నుంచి శాశ్వతంగా పూర్తిగా వైదొలగుతానన్నారు.

# విశాఖపట్నంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాలకు ఆహ్వానం

పీలేరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః



అక్టోబరు 4,5 తేదీలలో విశాఖపట్నంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాలు జరుగుతాయని ఈసమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల ముఖ్యనేతలతో పాటు ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు గుజ్జల ఈశ్వరయ్య, హాజరయ్యే సమావేశాలకు అన్నమయ్య జిల్లా నుంచి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న టీఎల్ వెంకటేష్‌కు గురువారం ఆహ్వానం అందింది. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ రెండు రోజులు పాటు జరుగుతున్న సమావేశాల్లో మొదటిరోజు ఎందరికో ప్రత్యక్ష ఉద్యోగాలు ఇచ్చి పరోక్షంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమలను లోపలికి వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా 30 మంది యువజన నాయకులు చూడటానికి రాష్ట్ర నాయకత్వం ఏర్పాటుచేసిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల భర్తీకోసం ఆందోళనలు, విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆన్‌లైన్ యాప్‌లతో నష్టాలు, తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని టీఎల్ వెంకటేష్ తెలిపారు.

# సిపిఎస్‌పై ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోయిన ప్రభుత్వం



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తామని హామి ఇచ్చి వారంలో సిపిస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేడు ఉద్యోగులను ఉపాధ్యాయులు కార్మికులను తీవ్రంగా మోసం చేసిందని యూటిఎఫ్ కార్యాలయం ఎదుట పత్రాలను దగ్ధం చేశారు. ఓపిఎస్‌ను అమలు చేస్తే రాష్ట్రానికి తీవ్రమైన ఇబ్బందులని ఆర్థికమంత్రి తెలియజేడయం దారుణమన్నారు. హామీలన్నీ తుంగలో తొక్కిఉద్యోగులను తీవ్రంగా మోసం చేయడం దారుణమన్నారు. ఏకపక్షంగా జీపిఎస్ తేవడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రవిప్రకాష్, జిల్లా కార్యదర్శులు సుధాకర్‌నాయుడు, పురం వెంకటరమణ, డివిజన్ నాయకులు సుధార్, హరిక్రిష్ణ, శ్రీధర్, గొబ్రేనాయక్, రామయ్య, భానుమూర్తి, ఇర్ఫాన్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగిన భారతీయమహాకవి గుర్రం జాషువా



బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః

స్థానిక బి.సి చైతన్యసమితి కార్యాలయంలో గుర్రం జాషువా జయంతిని మండల్ ఆశయసాధనసమితి రాష్ట్ర కన్వీనర్ బీ కావేటి.రమేష్ యాదవ్ అధ్యక్షతన ప్రజాసంఘాలు యువకపులూ, కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భముగా ప్రజాకవి శ్రీనివాసవ ర్మ మాట్లాడుతూ అగ్రకులవారమని విర్రవీగే నీచ మనస్కులు ఆ కుటుంబానికి అస్పృశ్యతా బురదను పూశారు.అయినా ఆ బురదను తోసి పుట్టుకొచ్చిన కవితా పద్మ కుసుమమల్లే పరిమళించాడని- అన్నారు. ఆలిండియాకళాకారుల సంఘం కడపజిల్లా అధ్యక్షుడు చాట్లసామేలు మాట్లాడుతూ బాల్యంనుండి కవిగా ఎదిగే క్రమంవరకు అడుగడుగునా అగ్రవర్ణ ఆధిపత్య సర్పం అస్పృశ్యతా కాలకూట విషాన్ని ఆయనపై చిమ్ముతూనే ఉంది. సామాజిక చైతన్యసమితి రాష్ట్రగౌరవా ధ్యక్షుడు పునగాని.చంద్రశేఖర్ మాట్లాడుతూ జాషువా హిందూ పురాణాలను ఆక ళింపు చేసుకున్నాడు. అందుకుగానూ తన మత పెద్దలచే బహిష్కరణకు గుర య్యాడు. ఐనావెనుకంజ వేయకుండా కలాన్ని ఖడ్గంగా మలచి కులదురహంకార సర్పాల పడగలను తెగనరకబూనాడు. కవిగాసామాజిక స్పృహాగ్ని సిరాను కలంనిం డా నింపుకొని నీచకులకట్టబాట్లను,మతదురాగతాలను తన కవితానిప్పు రవ్వలతో దహించవేయడానికి అవిరళ కృషిచేశాడు. కార్యక్రమములో ఘంటశాల సంగీత కళాశాల ప్రధానకార్యధర్శి,అధ్యక్షులు దావూద్,మహేష్,పార్స్ కడప కన్వీనర్ ముండ్లపాటి పిచ్చయ్య, పెన్షనర్ల సంఘము అధ్యక్షుడు కత్తి.బ్రహ్మయ్య, బి.సి చైతన్యసమితి రాష్ట్రాధ్యక్షుడు రమణ, దళితహక్కులపోరాటసమితి జిల్లాఉపాధ్యక్షుడు వెంకటరమణ,గ్రామసేవకుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు నాగేశం,ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు అన్వర్ బాష,అంబేద్కర్ భవననిర్మాణకమిటీ అధ్యక్షుడు మురళి, ప్రధానకార్యధర్శి నుసిమి.గౌస్ పీర్ నాయకులు రామసుబ్బారెడ్డి లు పాల్గొన్నారు.

## తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసన దీక్షలు



**జమ్మలమడుగు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారానికి 16వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణాంరెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం వాల్మీకి (బోయ, తలారి) సోదరులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపారు.

## ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ



**వాల్మీకిపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః**

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో సీఎం సహాయ నిది నుంచి మంజూరైన రూ.7లక్షలు చెక్కులను లబ్ధిదారులకు అందించారు. చెక్కుల ద్వారా ప్రభుత్వ సహాయాన్ని అందుకున్న లబ్ధిదారులు వారి వారి ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింతగా వైద్యసేవలను దగ్గర చేసేందుకు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తామన్నారు. దాదాపు రూ.28కోట్లు నిధులతో ప్రస్తుత ఆసుపత్రుల ఆవరణంలోని పీలేరులో వంద పడకల ఆసుపత్రి, వాల్మీకిపురం, కలికిరిలలో 50 పడకల ఆసుపత్రుల నిర్మాణం దాదాపు పూర్తైందన్నారు. త్వరలోనే ఆసుపత్రుల నూతన భవనాలను ప్రారంభించి మరింత మెరుగ్గా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, బాబి, సందాని, ఇబ్రహీం, మహబూబ్‌బాషా, అబ్బాస్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలి

### ప్రభుత్వంపై మండిపడ్డ సీపీఎస్ ఉద్యోగ సంఘాలు




**పీలేరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, సీపీయస్ విధానాన్ని రద్దుచేయకుండా జీపీఎస్ విధానాన్ని తీసుకురావడం బాధాకరమని ప్రభుత్వం పై మండి పడ్డారు. సీపీఎస్ ఉద్యోగ సంఘ నాయకులు పీలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ మోకాళ్లపై నిరసన తెలియజేస్తూ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్సు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, ఏపీ సీపీఎస్ ఈఏ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తానని హామీ ఇచ్చారని ఓట్లు వేసి గెలిపించిన పాపానికి జీపీఎస్ విధానాన్ని తీసుకురావడం బాధాకరమన్నారు. పీఆర్ సీడీఏలతో పాటు ఇంటి స్థలాలు ఇస్తాము, ఇళ్లు కట్టిస్తాము అంటూ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దర్నాలు, నిరసనలు పోరాటాలు చేస్తుంటే నిర్బంధించి కేసులు నమోదుచేస్తున్నారని నిప్పులు చెరిగారు. పెద్ద ఎత్తున ప్రభుత్వం మొండి వైఖరిని వదిలి కళ్లు తెరచి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఉద్యమాలు తీవ్రంగా ఉంటాయని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అల్తాఫ్, రిజ్వాన్ కిశోర్, శివ, జనార్ధన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, శంకరనాయుడు, హరిప్రసాద్, విజయకుమార్‌లు పాల్గొన్నారు.

## రవన్న రవీంద్రారెడ్డి 21 వర్ధంతికి ఘన నివాళ్లు

**సుండుపల్లి, సెప్టెంబర్ 28ప్రభాతవార్త:**



స్వరీ ్గయ యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా గురువారం సుండుపల్లి బస్టాండ్ కూడలి వద్ద రవ న్న రవీంద్రా రెడ్డి విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించా రు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో చిన్నగొల్లపల్లె సర్పంచ్ రామ జయచంద్ర, మైనార్టీ నాయకులు రయవరం ఖరీం బాషా, మాజీ సింగిల్ విం డో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి చంద్ర నాయక్, బిసి నాయకుడు మునిస్వామి, జి.రెడ్డివారిపల్లె బాబురెడ్డి, బుర్రలదిన్నె పల్లె రామాంజులు, సుబ్బయ్య, రామిరెడ్డి, మహేష్‌రెడ్డి, బాబురెడ్డి, వెంకటేష్, నవీన్ ఓబులేసు, పంచాయతీ సిబ్బంది, పెద్దాయన రవన్న, అభిమానులు, యర్రపురెడ్డి, అజయ్‌రెడ్డి,

## ఆహ్లాదంగా గణనాదుల విగ్రహాల ఊరేగింపు

**వాల్మీకిపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః**



పట్టణంలోని తోట వీటి, ఎన్టీఆర్ కాలనీ, రాంనగర్ కాలనీ, జెట్టిపాలెం, కొత్తపేట వీధి తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన భారీ గణనాదుడి విగ్రహాలను గురువారం పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవాయిద్యాలు డ్రమ్స్, దప్పుల మధ్య యువత నత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఆహ్లాదంగా గడుపుతూ గణనాధుల విగ్రహాలను ఊరేగించారు. ఉదయం నుంచి ఆవినాయకుడి మండల వద్ద నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ శివారు ప్రాంతంలోని రెడ్డి కుంట వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లిన వినాయకుడి విగ్రహాలను గురువారం రాత్రి నీటిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, స్తానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఅనంతపద్మనాభ స్వామి కల్యాణం



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**

పాత కడపలో వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ అనంత పద్మనాభ స్వామి కల్యాణం ధర్మకర్త సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపద్మనాభ స్వామికి ఉదయం అభిషేకం, విశేషాలంకరణ, మహా మంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం రాజా జ్యువెలర్స్ జరుగు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పుర వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలకు భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను మోసం చేసిన సీఎం జగన్

**వేంపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ కమిటి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, సకాలంలో పీఆర్సీ అమలు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం, అంగన్వాడీ కార్యకర్తలకు తెలంగాణ కంటే రూ.1000 ఎక్కువ ఇస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగుల కోపాగ్నికి వైకాపా గురికాక తప్పదని తులసిరెడ్డి హెచ్చరించారు.

## జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు



**పులివెందుల రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ అన్నారు. పులివెందులలోని వాలంటీర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలరు కిషోర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఈ ఏప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి సారించలేదన్నారు. వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే చిత్తశుద్ధితో ప్రజల బాగోగులపై వారి సక్షేమంపై పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, సచివాలయ కన్వీనర్లు ఈశ్వరయ్య, చాంద్‌బాషా, నవీన్‌కుమార్, ప్రశాంత్, మహేష్, హర్షకుమార్, గృహసారధులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన



**గాలివీడు, సెప్టెంబర్ 28(ప్రభాతవార్త):**

వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపతుందుని గాలివీడు ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గాలవీడు-కదిరి ప్రధాన రహదారిపై గురువారం ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

## అమ్మవారి విగ్రహం వితరణ



**పుల్లంపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

పుల్లంపేట మండల కేంద్రంలో మారమ్మగుడికి ఉత్సవ విగ్రహాన్ని పుల్లంపేట గ్రామానికి చెందిన బోగా వెంకటనరసయ్య, ఆయన కుమారుడు పార్థసారధి కుటుంబీకులు బహుకరించారు. ఒక లక్ష రూపాయలు విలువైన ఈ ఉత్సవ విగ్రహాన్ని గురువారం శాస్త్రోక్తంగా పురోహితుడితో మంత్రాల మధ్య చదువుతూ అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం సాయంత్రం అమ్మవారి విగ్రహం వద్ద గ్రామంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మారమ్మగుడిలో గురువారం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను పార్థసారధి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పుల్లంపేట మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## ఎర్రచందనం స్మగర్ అరెస్ట్

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు మండలంలోని వెంకటేశ్వరపురం అటవీ ప్రాంతంలో రాయవరం ఫారెస్ట్ వద్ద ఎర్రచందనం స్మగ్లర్‌ను అలాగే 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. ఈ దాడుల్లో ఎర్రచందనంపై దాడులు నిర్వహించి ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృపానంద అల్లా బాషా, తదితర పోలీసు బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన డ్రైనేజికి పారిశుద్ధ్య పనులు



**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలో టోల్‌గేటు నుంచి బస్టాండు వరకు డ్రైనేజి పారిశుధ్య పనులను ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో చేపట్టారు. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు డ్రైనేజి పూర్తిస్థాయిలో నిండిపోయి రోడ్డుపై కలుషిత నీరు పారడంతో సమాచారం తెలుసుకున్న ఉపసర్పంచ్ తోట శివసాయి వేగవంతంగా ప్రజల కోరిక మేరకు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. అదేవిధంగా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దోమలు రాకుండా పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు సాయి పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామస్థులు కూడా పారిశుద్ధ్యం పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, వార్డు సభ్యులు, రవూఫ్, వైఎస్ కరిముల్లా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కుట్రలను జనమే తిప్పి కొడతారు

### 16వ రోజు దీక్షలో తెలుగుదేశం నేతలు



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

రాష్ట్రంలో పరిపాలనను పక్కనబెట్టి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయించిన ముఖ్యమంత్రి జగన్‌కు జనమే తగిన బుద్ధి చెబుతారని రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు పేర్కొన్నారు. గురువారం నిరాహారా దీక్షలు 16 రోజులకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో తేల్చుకోవాలే తప్ప ముందు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలనుకునే కుట్రను ఛేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత రామా శ్రీనివాసులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఉద్యోగులను దగా చేసిన ప్రభుత్వం

### పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవిశంకర్

**బద్వేల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**

శాసనసభలో గ్యారంటీ పింఛను పథకం (జిపిఎస్ )పేరుతో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం ఉద్యోగ ,ఉపాధ్యాయులను ప్రభుత్వం దగా చేయడమేనని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు .ప్రభుత్వం వచ్చిన వారంలో సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను తెస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు జిపిఎస్ స్కీము తేవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పింఛన్ ఉద్యోగుల హక్కు అలాంటిది ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని తెలిపారు .కొత్త పింఛన్ తో ఉద్యోగులకు పింఛన్ భరోసా లేకుండా పోయిందని తెలిపారు .ఈ కొత్త పథకం ద్వారా పూర్తి పింఛన్ పొందాలంటే 33 ఏళ్ల సర్వీసు ఉండాలని ,స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే 20 ఏళ్ల సర్వీసు ,అనారోగ్య కారణాలతో పదవీ విరమణ చేస్తే 10 ఏళ్ల కనీస సర్వీసు ఉండాలని ,స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే 10 years కనీస సర్వీసు ఉండాలని నిబంధనలు పెట్టడం ,సర్వీసు నుండి తొలగించిన ,క్రమశిక్షణ అంశాలు పెండింగ్లో ఉన్న అవి తేలే వరకు ఈ స్కీం వర్తించదు .కావున ఉద్యోగులకు తీవ్రస్థాయిలో నష్టపరిచే జిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విదేశీయుల బస వివరాలు ఫారం-సిలో తెలియజేయాలి

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

**కడప క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**

వివిధ దేశాల నుంచి వచ్చిన విదేశీయులకు జిల్లాలో ఆశ్రయం కల్పించినవారు వారి వివరాలు విధిగా ఆన్‌లైన్ ద్వారా బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ పోర్టల్‌లోని ఫాం-సి నందు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పుణ్యక్షేత్రాలు, వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలు, అనాథ శరణాలయాలు మరియు టూరిజం ప్రాంతాలు ఉండడంతో వివిధ దేశాల నుంచి విదేశీయులు జిల్లాకు వస్తుంటారని, అలాంటి వారికి స్థానికంగా ఉన్న ప్రజలు, లాడ్జీలు, అతిథి గృహాలు, రిసార్ట్స్ వంటి వాటిల్లో ఆశ్రయం కల్పిస్తే సెక్షన్16(7) ఆఫ్ ఫారినర్స్ అమెండ్మెంట్ ఆర్డర్ 2016 ప్రకారం హెచ్‌టీటీపీఎస్//బీఓఐ.గో.ఇన్‌లోని ఫాం-సి నందు నమోదు చేయాలని తెలిపారు. సమాచారం ఇవ్వకుంటే సెక్షన్ 14(సి) ఆఫ్ ఫారినర్స్ యాక్ట్ 1946 మేరకు శిక్షార్హులని, సంబంధిత వ్యక్తికి ఐదేళ్ల పాటు జైలు శిక్ష ఉంటుందని జిల్లా ఎస్పీ సూచించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విదేశీయులకు ఆశ్రయం ఇచ్చిన వారు/కల్పించిన వారు తప్పకుండా 24 గంటల లోపు సమాచారం అందించాలని ఇతర వివరాలకు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక బ్రాంచి విభాగం అధికారి అవోక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డిస్ట్రిక్స్ స్పెషల్ బ్రాంచి, కడప సెల్ నంబరు 9121100652 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు మానవతా విలువలు తెలుసుకోవాలి

### హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపకులు వెంకటరమణ



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

విద్యార్థిదశ నుంచే విద్యార్థులు మానవతా విలువలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సమాజంలో బాలికల సమస్యలు - పరిష్కారం, జాగ్రత్తలు, మానవతా విలువలు అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం వారి చేత మాట్లాడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఇంగ్లీషు గ్రామర్ కోచింగ్ కోసం నలుగురు విద్యార్థులు 3 వేలు ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసేందుకు వెయ్యి రూపాయలు వితరణచేశారు. టెన్త్ పరీక్షల్లో 95 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన వసతి గృహ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేస్తానమి తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారిని శోభ, హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు శివరాజు, నరసారెడ్డి, శరత్‌బాబు, సుబ్బారావు, రాజా సులోచన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ల నిర్వహణలో సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తేవాలి

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**

పులివెందులలో శిల్పారామం సమీపంలో ఉన్న సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటును గురువారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేలులో ముగిసిన వినాయక చవితి వేడుకలు

### - వైభవంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం
### - అలరించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**

పట్టణంలోని 4రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి 11 రోజుల పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. గురువారం ఉత్సవ కమిటీ సభ్యులు సగలా సురేష్‌బాబు, చంద్రశేఖర్, మేడా శేఖర్, వైభవ్‌ప్రసాద్, దర్శి సుమన్, ఎం.ప్రవీణ్, మరియు బుల్లబ్బాయ్ సీనియర్స్, జూనియర్స్ బ్యాచ్ మస్తాన్, రాజా, విశ్వ, మెడికల్ స్టోర్ రాజా, శేఖర్, సుబ్బారావు, భాస్కర్, మల్లి, రాజా, పి.సురేష్‌బాబు, మురళీ, సురేంద్ర, ఓబయ్య, సముద్రాల రాజా, ప్రవీణ్, సురేంద్ర, మరియు బుల్లబ్బాయ్ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో స్వామి వారి వద్ద ఉంచిన పలు ప్రసాదాలకు వేలం పాట నిర్వహించారు. ఇందులో పలువురు ఆర్యవైశ్యులు ప్రసాదాలు దక్కించుకునేందుకు పోటా పోటీ నిర్వహించారు. రూ.50వేలతో స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని భీష్మా మొబైల్స్ మనోజ్‌కుమార్ దక్కించుకున్నారు. అనంతరం స్వామి వారి నిమజ్జన కార్యక్రమాన్ని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పురవీధులలో భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనంలో స్వామి వారి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. శ్రీసత్యనారాయణ ఐరన్ హార్డ్‌వేర్స్ దర్శి సుబ్రమణ్యం, జొన్నలగడ్డ సుధాకర్, భార్గవ్, సుదర్శన్, వినోద్‌కుమార్, సుమన్, చాటకొండు వెంకట సుబ్బయ్య, సుబ్బరాజా, సోమిశెట్టి భాస్కర్ తో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## దైవ ప్రార్థనలు చేసుకుంటూ శాంతియుతంగా జీవించాలి

### డిప్యూటీ సియం ఆంజాద్‌బాషా



**ఒంటిమిట్ట సెంప్టెంబర్28ప్రభాతవార్త:**

ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు దైవ ప్రార్ధనలు చేసుకుంటూ శాంతియుతంగా ప్రశాంతంగా జీవించాలని రాష్ట్ర డిప్యూటీ సియం అంజాద్ భాషా తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన మసీదును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మిలాదున్‌నబీ సందర్భంగా నూతన మసీదులు ప్రారంబించడం ఎంతో శుభ పరిణామం అని అన్నరు. పురాతనమైన మసీదును తొలగించి దాని స్దానంలో ప్రస్తుతకాలానికి అనుగుణంగా నూతనంగా నిర్మించిన మసీదు చాలా బాగుందన్నారు. మసీదు నిర్మాణానికి సహరించిన దాతలను ఆభగవంతుని (అల్లా) దయ ఎల్లప్పుడువారి పై ఉండాలని హృదయపూర్వకంగా ఆభినందించారు. మసీదు నిర్వాహకులు ఆందజేసిన తేనేటి విందును స్వీకరించారు.ఆంతకుముందుగా డిప్యూటీ సియంకు మసీదు ముతవల్లి షేక్ హబీబుల్లా, కమిటి సభ్యులు డీలర్ మస్తాన్,డాక్టర్ జిలానీ బాషా,షేక్ ఆజంతుల్లాలు పూల బోకే ఇచ్చి స్వాగతం పలికారు.ఆనంతరం మత గురువులు ఆబ్దుల్‌రెహమాన్ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలోజామియా ఇస్లామిక్ నూరుల్లా ట్రస్టు నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభహాన్, మౌలానా మహమద్, షేక్ ఆమానుల్లా, మహమ్మద్‌రఫీ,సయ్యద్ జాకీర్‌హుస్సేన్, సత్తార్, తాజుదీన్,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## చిరు దాన్యాలపై అవగాహన పెంచండి

### డీన్ రూత్



**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

ప్రజలు చిరు దాన్యాల పట్ల ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ సిహెచ్ రూత్ అన్నారు. మండలంలోని కెఆర్ కండ్రికలో విలేజ్-2 వైస్‌ఛాన్సలర్ కార్యక్రమాన్ని మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సజ్జ లడ్డూ, రామి మురుకులు తదితర ఆహారాలను తీసుకుంటే పోషక విలువలు పెరుగుతాయని ముఖ్యంగా ప్రస్తుతం పలురకాల అనారోగ్యానికి గురికాకుండా పోషక విలువలు కలిగిన చిరు దాన్యాలను వాడుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ, ఇఎలోపి సంధ్యారాణి, పిజి విద్యార్థులు అమృతరాజ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మీదేవి, బాషా, గ్రామంలోని మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జడ్ఆర్‌యుపిసి మెంబర్‌గా గడ్డం చెంగల్‌రాజు

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

సౌత్ సెంట్రల్ రైల్వే జడ్ఆర్‌యుపిసి బోర్డుమెంబర్‌గా రైల్వేకోడూరుకు చెందిన బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి గడ్డం చెంగల్‌రాజును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తనకు ఈ పదవికి సహకరించిన రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్, రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలను గడ్డం చెంగల్‌రాజు తెలిపారు.

వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

**విలేకర్లు కావలెను**

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

**కావలసిన సెంటర్లు**

అన్నమయ్య జిల్లా :
బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, కురబలకోట.
వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన

**ఇంటర్వ్యూ తేది : 02-10-2023**

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468.